www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 28 డిసెంబర్ 2022

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎం ఎల్ సి తోట త్రిమూర్తులు అన్నారు. అంగరలో మంగళవారం నిర్వహించిన 7వ రోజు గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణలతోకలిసి తదితరులు ఎంఎల్‌సి తోట వెంట పర్యటించారు. కార్యక్రమంలో వంగ నల్ల శ్రీను, గంగుమళ్ళ రాంబాబు, తిరునాతి వెంకటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పథకాలనువివరిస్తున్న ఎంఎల్ సి తోట

అర్హులందరికీ సంక్షేమ ఫలాల లబ్ధి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏడా దిలో రెండు సార్లు నవరత్నాలు పై యాన్యువల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళ వారం రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ నెల పై యాన్యువల్ కార్యక్రమాన్ని సిఎం జగన్ తాడేపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ విధానం ద్వారా లబ్ధిదారుల ఖాతాలో సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రులను ఉద్దేశించి మాట్లాడుతూ చిట్టచివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ ఫలాల లబ్ధిని అందించాలనే సంకల్పంతో అర్హులై ఉండి పొరపాటున ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం ఇవ్వడం జరుగుతుందని లబ్ధి పొందని వారు తమ పరిధిలోని గ్రామ వార్డు సచివాలయాలకు మరల దరఖాస్తులు సమర్పిస్తే వాటిని పున:పరిశీలించి అర్హత ఉన్న వారందరికీ డిసెంబరు మాసం నుండి మే మాసం వరకు తదుపరి వచ్చే జూన్ మాసంలోనూ, జూన్ మాసం నుంచి నవంబరు మాసం వరకు సంక్షేమ పథకాల లబ్ధి డిసెంబర్ మాసంలోనూ అందించడం పరిపాటిగా వస్తోందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు డిఆర్‌డిఎ పిడి వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి కాకి నాగేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు ఎపిడి ఎం.ఎం.జిలాని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

బ్రెయిలీ జయంతికి కలెక్టర్‌కు ఆహ్వానం

అమలాపురంలోని లూయిస్ బ్రెయిలీ స్కూల్లో జనవరి 8న జరగబోవు లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా జరగబోవు కార్యక్రమానికి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను లూయిస్ బ్రెయిలీ స్కూల్ విద్యార్థులు జిల్లా దివ్యాంగుల సంఘ గౌరవ అధ్యక్షులు ఒంటెద్దు వెంకన్న నాయుడు మంగళవారం కలెక్టర్ ను ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ

ప్రజాశక్తి - రావులపాలెం

ఊబలంక జెడ్‌పి హైస్కూల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో 76 మంది టెన్త్ విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు మంగళవారం ఉపసర్పంచ్ కొప్పుల దుర్గారెడ్డి నేతృత్వంలో మేడపాటి సిద్దార్థ రెడ్డి, మల్లిడి రామిరెడ్డి పంపిణీ చేశారు. సిద్దార్థ రెడ్డి మాట్లా డుతూ సబ్జెక్ట్ నిపుణులతో తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులందరూ చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. మెటీరియల్ తయారీలో శ్రమించిన యుటిఎఫ్ బృందాన్ని అభినం దించారు. కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్ఎన్.శ్రీనివాస్, మధుసూదన్‌రావు, ఎస్.సూరిబాబు, డి.రవి కుమార్, యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ వైవిఎస్ఎన్.బాలాజీ, మండల అసోసియేట్ అధ్యక్షులు పడాల లింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న సిద్దార్థ రెడ్డి

ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పిలుపుమేరకు ఒపిఎస్‌కు జిపిఎస్ ప్రత్యామ్నాయం కాదని, ఒపిఎస్‌ను అమలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని ముమ్మిడివరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి డిఇఒ కార్యాలయం వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ సిపిఎస్‌ను రద్దు చేయాలని వెంటనే ఒపిఎస్ పునరుద్ధరించాలనినినదించారు. ప్రభుత్వం ఈ హామీలు నెరవేర్చకపోతే భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జె.సత్యనారాయణ, కె.దుర్గాప్రసాద్, అబ్బులు రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2కె రన్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

వాడివేడిగా మున్సిపల్ సమావేశం

సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్, అధికారులు

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం అధికార ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్ల వాదోపవాదాలు మధ్య వాడి వేడిగా జరిగింది. ప్రధానంగా అమలాపురం పట్టణంలో శివారు ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని దీనిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారని జనసేన పార్టీ కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించారు. దీనికి సమాధానంగా శివారు ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్ ద్వారా తాగునీరు అందిస్తున్నామని కొన్ని వాటర్ ట్యాంకులు వద్ద మోటార్ లు రిపేరు వల్ల తాగునీటి సమస్య ఏర్పడిందని వెంటనే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ నాయుడు తెలిపారు. అమలాపురం 25 వార్డు పరిధిలో ఉన్న రమా థియేటర్ రీ మోడల్ చేస్తున్నమని చెప్పి ఉప్పర కాలనీకి చెందిన రోడ్డు ఆక్రమించి భారీ గేట్లు గోడ కడుతున్నారనీ మునిసిపాలిటీ వారికి ఏ విధమైన వివరణ చెప్పకుండా భారీ షెడ్లు కాంక్రీట్ వర్క్ బిల్డింగ్ కడుతున్నారని వార్డు కౌన్సిలర్ దొంగ నాగ సుధారాణి తెలిపారు. మున్సిపల్ అధికారులకు నెల రోజుల కింద రాత పూర్వకంగా రాసి ఇవ్వటం జరిగింది కానీ ఇప్పటివరకు దాని మీద ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆ వార్డ్ కౌన్సిలర్ ప్రశ్నించారు. తోటి కౌన్సిలర్స్ వెంటనే కౌన్సిలర్‌కి సమాధానం చెప్పాలి అని నినాదాలు చేశారు. అనంతరం పట్టణానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నాయుడు డిఇఇ అప్పలరాజు, ప్రతిపక్ష నాయకులు ఏడిద శ్రీను, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశంలో నిరసనలు తెలుపుతున్న కౌన్సిలర్లు

ఆర్‌టిసికి రూ.122 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి - అమలాపురం

ఆర్‌టిసి సరుకు రవాణాలో అత్యంత చౌకైన, వేగవంతమైన సేవలు అందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఆర్థికసంవత్సరంలో రికార్డు స్థాయి ఆదాయం రూ.122.34 కోట్లు ఆర్జించినదని జిల్లా ప్రజా రవాణా అధికారి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 2022-23 ఆర్థిక సంవత్సరం డిసెంబరు నెల వరకు రూ.4.27 కోట్ల ఆదాయం ఆర్జించి, గత ఆర్థిక సంవత్సరం ఆదాయం కంటే రూ.60 లక్షలు అధిక ఆదాయం నమోదు చేసిందని ఆయన తెలిపారు.

కార్గొ సేవల విస్తరణలో భాగంగా అమలాపురం డిపోలో నూతన భవన సముదాయాన్ని నిర్మించడం సౌకర్యం వంతగా ఉందన్నారు. ఇంటి సామగ్రితోపాటు వ్యవసాయ పారిశ్రామికోత్పత్తుల రవాణా కొరకు అతి తక్కువ ధరకు 10 టన్నుల కెపాసిటీ కలిగిన 8 గూడ్స్ వెహికల్స్ జిల్లావ్యాప్తంగా అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు.

సంక్రాంతికి స్పెషల్ బస్సులు

సంక్రాంతి పండగ దృష్ట్యా హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం నుంచి జిల్లాకు వచ్చి వెళ్ళే ప్రయాణికుల సౌకర్యం కొరకు 130 హైదరాబాద్ స్పెషల్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ఇతర ప్రాంతాలకు 30 స్పెషల్ బస్సులు సాధారణ చార్జీతో ఏర్పాటు చేశామనిని జిల్లా ప్రజా రవాణా అధికారి నాగేశ్వరరావు అన్నారు. రానూ, పోనూ ఒకేసారి టికెట్ తీసుకున్నవారికి టికెట్ చార్జీలో 10 శాతం రాయితీ కూడా ఇస్తారని నాగేశ్వరరావు తెలిపారు.

హైస్కూల్‌కు 100 ప్లేట్ల బహూకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడిలంక హై స్కూల్ మధ్యాహ్న భోజనపథకం కోసం పెదమల్లు బ్రహ్మ నందం ముని మనుమలు 100 భోజన ప్లేట్లు బహుక రించారని ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎమ్‌కెవివి.విజయ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమము లో సర్పంచ్ తెలగా రెడ్డి సూర్య ప్రకాశరావు, పి. ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్లేట్లు అందజేస్తున్న దాతలు

'బిగ్ హెల్ప్' సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి- ఆత్రేయపురం

బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ సంస్థ విద్యార్థులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వాడపల్లి జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం ఎన్.వెంకట్రావు అన్నారు. మంగళవారం ఆ సంస్థ రూ.12 వేలతో సమకూర్చిన దుస్తులను విద్యార్థులకు అందజేశారు. పలువురు 'బిగ్ హెల్ప్' వ్యవస్థాపకులు షేక్ చాంద్ బాషాను అభినందించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్‌వివి ఎన్ఎస్.ప్రసాద్, మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుధాకర్ బాబు, ఉపాధ్యాయులు సువర్ణవేణి, నాగబాబు, శ్యామ్ పాల్గొన్నారు.

బీరువాల బహూకరణ

అంకంపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన కరటూరి బుల్లి వెంకయ్య రూ.60వేలు విలువచేసే బీరువాలను మంగళవారం హెచ్ఎం ఎన్. వంశీకష్ణ అందజేశారు.

కిక్ బాక్సింగ్ నేషనల్ కోచ్‌గా అబ్బులు

ప్రజాశక్తి - ఆలమూరు

హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ సెమినార్ అండ్ కోచ్ ట్రెనింగ్ లో అబ్బులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా నేషనల్ వాకో ఇండియా ప్రెసిడెంట్ సంతోష్ కె.అగ్రవాల్ చేతుల మీదుగా టి.అబ్బులు నియామక పత్రాన్ని అందుకున్నారు. నేషనల్ కిక్ బాక్సి ంగ్ కోచ్‌గా నియమితులైన అబ్బులును ఛాం బర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కర్రి నాగిరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ తమ్మన సుబ్బలక్ష్మి, సిఆర్‌సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ అశోక్ రెడ్డి, పారిశ్రామికవేత్త వంటి పల్లి పాపారావు తదితరులు అభినందించారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

పట్టణ పరిధిలోని 28వ వార్డులోని ఎస్ఎస్‌వివి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మన బడి నాడు-నేడు ఫేజ్-2లో భాగంగా రూ.96 లక్షలతో జరుగుతున్న ఎనిమిది అదనపు తరగతి గదుల పనులను మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఆవార్డు కౌన్సిలర్ మొండి భవాని మురళితో కలిసి మంగళవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి.లత, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రంగాపురంలో జరిగినవేడుకల్లో పాల్గొన్న స్పర్జన్ రాజు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

రంగాపురంలో సియోను ప్రార్థనా మందిరం వెల్ఫేర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ బి.హోసన్న వాక్య సందేశాన్ని అందించారు. .అనంతరం కేక్ కటింగ్ చేశారు. పాస్టర్ యమ్.గాబ్రియేలు, మండల కో ఆప్షన్ సభ్యుడు పాస్టర్ ఎం.స్పర్జన్ రాజు, పాస్టర్ ఎంహెప్సిబ, శామ్యూల్ పాల్, సియోను ప్రార్థన మందిరం వన్నె చింతలపూడి, చిందాదగరువు, సీతారాంపురం, రెడ్డిపల్లి, రంగాపురం సంఘాల నుంచి క్రైస్తవుల పాల్గొన్నారు.

గ్యాస్ పైప్‌లైన్లపై అవగాహన

ప్రజాశక్తి - మండపేట

ఏడిద సీతానగరం గ్రామంలో గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బుర్రకథలో గొర్రెల రాము, కృష్ణ తదితరులు సహజ వాయువు పైపులైన్లు, యంత్రాలు, హెచ్చరిక బోర్డులు, చిహ్నాలను పలు అంశాలను గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వరద చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు కోరారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తన నియోజకవర్గ పరిధిలో గంజాయి రవాణా అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని దీనిపై ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ అన్నారు. పంట కాలువలకు రెండువైపులా ఆక్రమణల తొలగింపు, అనధికార లేఅవుట్ లపై,సంబంధిత అధికారులు దష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ సంక్రాంతి, నూతన సంవత్సరం సందర్భంగా ఫ్లెక్సీలపై పంచాయతీ అధికారుల అనుమతి తీసుకోవాలని, ఏర్పాటు చేసిన 24 గంటల్లో ఫ్లెక్సీలు తొలగించాలని, గొడవలు జరిగితే పంచాయతీ కార్యదర్శిని కూడా బాధ్యులు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖకు చెల్లించిన పాత బిల్లులు ఇస్తేనే కొత్త బిల్లులు జమచేస్తామని దీనిపై విద్యుత్ శాఖ అధికారులు సహకరించడం లేదని పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ఆరోపించారు. ఉపాధ్యాయులు లేకుండా పాఠశాల నిర్వహించడంపై వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. గంగలకుర్రు అగ్రహారంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు తెలిపారు. మాచవరం కామయ్య కోడు మంచినీటి పథకం అందరికీ అందు బాటులోకి తీసుకువచ్చి తాగునీరు సమస్య పరిష్కరిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఎంపిడిఒ ఐ.రత్నంరాజు 2022-23 బడ్జెట్ ను చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి , ఎంపిపిలు నేతల నాగరాజు, సుదాబత్తుల లక్ష్మీ భార్గవి, ఎంపిటిసి సమాఖ్య ముత్తాబత్తుల ప్రశాంత్, పబ్బినీడి రాంబాబు, వాకపల్లి కాశి, సర్పంచ్ లు కోట బేబీ రాణి, పితాని మంగాదేవి, నాగాబత్తుల శాంతకుమారి, వాసంశెట్టి రేవతి, కాండ్రేగుల శ్రీనివాసరావు, కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

అక్రమంగా సీడ్ తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

బ్యారేజి గేట్ల వద్ద చేప, రొయ్య సీడ్ సేకరించి అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని గ్రామస్తులను తహశీల్దార్ అనిల్ కుమార్ హెచ్చరించారు మంగళవారం బొబ్బర్లంక లో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మత్స్య శాఖ, రెవెన్యూ, పోలీసులు, గ్రామస్తులతో, రబి సీజననకు సంబంధించి అక్రమ నీటి లీకేజీలను అరికట్టేందుకు కాటన్ బ్యారేజీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ చేప, రొయ్య సీడ్ వేటాడేందుకు బ్యారేజీ గేట్లకు రంధ్రాలు ఏర్పాటు చేసి రొయ్య సీడ్ సేకరిస్తే చర్యలు తప్పవని గ్రామస్తులను హెచ్చరించారు. అక్రమ సీడ్ తరలించే వాహనాలను సీజ్ చేసి సంబంధిత, వ్యక్తులను అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం ఇరిగేషన్, పోలీస్, మత్స్య శాఖ, రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు సర్పంచ్ ఎర్రంశెట్టి వెంకటలక్ష్మి వెంకన్న పాల్గొన్నారు

కొబ్బరి సాగుపై శిక్షణ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట కొబ్బరి పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో కొబ్బరి సాగుపై రైతులకు శిక్షణకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 మంది వంతున రెండు బ్యాచ్ లుగా శిక్షణ నిర్వహిస్తారన్నారు. 2023 జనవరిలో మొదటి బ్యాచ్, రెండవ బ్యాచ్ ఫిబ్రవరిలో పరిశోధన కేంద్రం లో కొబ్బరి సంకరీకరణపై నాలుగు రోజులు పాటు శిక్షణ ఇస్తారన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను పోస్ట్ ద్వారా అంబాజీపేట కొబ్బరి పరిశోధనా కేంద్రం కు పంపాలని లేదా నేరుగా వచ్చే నెల 10వ తేదీ పరిశోధనా కేంద్రం లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆహ్వానం అందజేస్తున్న కార్యకర్తలు, నాయకులు

మంత్రి గృహ ప్రవేశానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి- రామచంద్రపురం

రాష్ట్ర మంత్రి వేణు నిర్మించుకున్న ఇంట్లో జనవరి ఒకటిన గృహ ప్రవేశానికి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ నాయకులు అన్ని గ్రామాల్లో తిరిగి ఆహ్వానాలు అంద జేస్తున్నారు. వైసిపి నాయకులు డిసిఎంఎస డైరెక్టర్ పెట్ట శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ మండలి సభ్యులు బత్తుల అప్పారావు, పంపన సుబ్బారావు, ఎంపిటి సి సభ్యులు కొప్పిశెట్టి లక్ష్మణ్. శివల సర్పంచ్ అనసూరి సాయిబాబు, కోట సత్తి బాబు. తదితరులు పలు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలకు ఆహ్వానం అందజేశారు.

భరద్వాజ చిత్రపటం వద్ద పిఎంపిల నివాళి

పిఎంపిల వార్షికోత్సవం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక టౌన్ హాల్ వద్ద పిఎంపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెఎస్.నారాయణ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్‌కె.భరద్వాజ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. తాడేపల్లి గూడెంలో పిఎంపి రాష్ట్ర, కేంద్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి మండపేట, ఆలమురు మండలాల్లో పిఎంపిలు రెండు బస్సుల్లో తరలి వెళ్లారు. సమావేశం అనం తరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని నారాయణ తెలిపారు. కార్యక్రమంలో పిఎంపిలు మారిశెట్టి సత్యనారాయణ, బల్లా వెంకటరమణ, వానపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్‌లను జిల్లాలో పలుచోట్ల ప్రజాప్రతినిధులు మంగళవారం అందజేశారు.

రామచంద్రపురం బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లను విద్యార్థులకు అందించడం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోవిందరాజు, ఎంపిపి అంబటి భవాని, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్ట శ్రీనివాస్, టేకుమూడి సత్యనారాయణ. ఎపి ఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, బత్తుల అప్పారావు, వాడ్రేవు సాయిప్రసాద్, ఆర్‌డిఒ సింధు, కమిషనర్ కె.శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మండపేట** తాపేశ్వరం జెడ్‌పిహెచ్ఎస్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీను, విద్యాదాత పోలిశెట్టి మల్లిబాబులు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లిబాబు, రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక 28వ వార్డులో వేగుళ్ళ వీర్రాజు మున్సిపల్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తదితరులు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. **రాజోలు** మలికిపురం మండలం చింతలమోరి జెడ్‌పిహైస్కూల్ వద్ద 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద రావు పంపిణీ చేశారు. **ఐ.పోలవరం** కేశనకుర్రు-కేశనకుర్రుపాలెం జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం బి.శ్రీనివాసరావు, త్రినాథ్ ఆధ్వర్యంలో 8వతరగతి విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ యనమదల మాధురి, ఆకుల దుర్గాదేవి, సర్పంచ్ బీర సత్య కుమారి తదితరులు సమక్షంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం ఎల్.రాణి అధ్యక్షతన 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, జెడ్‌పిటిసి సభ్యులు సంపదరావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, పిఎంసి ఛైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ తదితరులు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. **కపిలేశ్వరపురం** అంగర లో సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** విలస, కె. జగన్నాథపురం, కొండుకుదురు, శానపల్లిలంక, ఎస్.మూలపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు స్థానిక సర్పంచులతో కలిసి అయినవిల్లి జెడ్‌పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వేటుకూరి వెంకటరాజు, సర్పంచులు కుసుమ లిల్లి మంగేష్కర్ సునిల తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** జెడ్పీ హైస్కూల్లో మండలం లోని 9 ప్రాథమిక పాఠశాలల్లో 480 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి. వైస్ ఎంపిపి నేతల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ట్యాబ్‌ల పంపిణీలో పాల్గొన్న మంత్రి గోపాలకృష్ణ తదితరులు

తాపేశ్వరంలో విద్యార్థినికి ట్యాబ్ అందిస్తున్న రాజేశ్వరి, మల్లిబాబు

చింతలమోరిలో విద్యార్థికి ట్యాబ్అందిస్తున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

అంబాజీపేట లో విద్యార్థులకు ట్యాబ్ లు అందిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

కార్టూ'నిజం'

ఎందుకైనా మంచిది మన సభలకొచ్చేవాళ్లని నల్ల దుస్తులతో పాటూ... చెప్పుల్లేకుండా అనుమతిస్తే మంచిది సార్..!!!

పూతతో ఉన్న మామిడి చెట్టు

విరబూసిన మామిడిపూత

ప్రజాశక్తి -మండపేట

మారేడుబాక రోడ్డు చెంతనే పొలం గట్టునున్న ఒక మామిడి చెట్టు విరబూసింది. అటుగా వెళ్లే ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. ఉదయం ఎండకు ఈ పూత బంగారు రంగులో కనువిందుచేస్తోంది. మంచుకు ఈ పూత మాడిపోకుండా ఉంటే మంచి కాపునిస్తుందని రైతు అంటున్నాడు.

కోటనందూరులో గడప గడపకూ..

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరులో రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రతి పేదవాడికి ఇల్లు, స్థలాలు పంపిణీ చేస్తామని, పూర్తిస్థాయిలో సిసి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణ పనులు చేపడతామన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న తప్పుడు ప్రసారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లగుడు శ్రీనివాస్ వైస్ ఎంపీపీ బంటుపల్లి గంగాధర్, కోఆప్షన్ సభ్యులు జగటాల కోట సత్తిబాబు, జి శివలక్ష్మి దొరబాబు, జి. వీరబాబు గొర్ల రామచంద్రరావు ,గొర్ల అచ్చి నాయుడు, సుర్ల రాజు ,శ్రీనివాస్ పాల్గొన్నారు. **సామర్లకోటరూరల్ మండలం** జి మేడపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు గ్రామంలోని కుటుంబాలను కలిసి వారి సమస్యలను, ఇబ్బంది లను అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ కనెక్షన్లు, వద్ధాప్య పింఛన్లు, రైతు భరోసా వంటి సమస్యలపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ వైసీపీ నాయకుడు మోరంపూడి రంగ ఉన్నారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి 2020- 2022కు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కారే సుధా శ్రీనివాస్ అధ్యక్షతన సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి హాజరయ్యారు. రెండు సంవత్సరాలకుగాను పంచా యతీ రాజ్ శాఖ, ఆర్డబ్ల్యుఎస్. సర్వ శిక్షాభియాన్ శాఖలకు సంబం ధించి 1039 పనులకు రూ.35 కోట్ల 75 లక్షలతో ఇప్పటి వరకు ఏ విధంగా ఎంత ఖర్చు చేశారని సంబంధిత అధికారులను పి.డి వెంకటలక్ష్మి ఆరా తీశారు. ఈ తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా ఉన్న 3.63 లక్షలను గుర్తించారు. ఆ శాఖలు పంచాయతీ రాజ్ శాఖ రూ.2,10,715, ఆర్డబ్ల్యుఎస్ రూ.1,48,000 ఉపాధి హామీ నుండి నుంచి రూ.4400, సర్వ శిక్ష అభియాన్ నుంచి రూ.6000ల ఖర్చులపై సరైన ఆధారాలతో వివరాలు తెలపాలని లేకుంటే రికవరీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, సురేష్, ఏపీడి వసంత మాధవి, జ్యోతి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రాజేష్, ఎంపిడిఒ ఎన్‌పి రామారావు, ఎస్ఆర్‌పి భాస్కర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఒ బండే రాజాబాబు, గ్రామ సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే గృహసారథుల నియామకం

ప్రజాశక్తి - జగంపేట

ప్రజావసరాలను గుర్తించి వాలంటరీ వ్యవస్థలో గృహ సారథుల నియామకం జరుగుతున్నట్లు జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనపరెడ్డి బాబును నియమించినట్టు తెలిపారు మంగళవారం కురసాల కన్నబాబు ఆధ్వ ర్యంలో బుధవారం పరిణయ కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారో త్సవం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నా రని, ప్రమాణ స్వీకారం అనంతరం వాలంటరీ వ్యవస్థను పటిష్ట పరిచే దిశగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు అత్తులూరి నాగ బాబు, తోట రవి, చలగల దొరబాబు, జడ్‌పిటిసిలు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, తోట సత్యవతిగాంధీ, డాక్టర్ వోమ్మి రఘురాం, జగ్గంపేట ఉపసర్పంచ్ బండారు రాజా పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మంగళవారం 38వ డివిజన్ మల్లయ్య అగ్రహారంలో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. తడి - పొడి చెత్త, ఇంటింటికి చెత్త సేకరణ తీరును ఆయన పర్యవేక్షించారు. హూపర్ టిప్పర్ వాహనాల ద్వారా చెత్తను విభజించి తరలిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిసి నాగ నరసింహా రావు మాట్లాడుతూ ఇళ్లల్లోని వ్యర్థాలను రోడ్ల ప్రక్కన డ్రైన్లలోను వేయకుండా ఇంటికి వచ్చే పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందజేయాలని ఆయన సూచించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ప్రజలంతా విధిగా యూజర్ చార్జీలను చెల్లించి నగరపాలక సంస్థకు సహకరించాలని ఎడిసి నాగ నరసింహారావు కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ ఎంవివి ప్రసాద్ ఉన్నారు.

బడుగువానిలంకలో కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకటలక్ష్మి, సత్తిబాబు దంపతులు

డ్వాక్రా సంఘాలకు గుర్తింపు కార్డుల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

వైఎస్ఆర్ క్రాంతి పదం మహిళా సాధికార సంస్థ చెందిన ఆలమూరు ఎపిఎం ఎం.ధనరాజు ఆదేశాల మేరకు స్థానిక విఒఎల ఆధ్వర్యంలో బడుగువానిలంకలో సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, వైసిపి నేత దూలం సత్తిబాబు దంపతుల చేతుల మీదుగా మంగళవారం గుర్తింపు కార్డుల అందజేశారు. ఈసర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్డులతో ప్రభుత్వ పథకాల్లో అర్హత పొంది నిజమైన లబ్ధిదారులుగా గుర్తింపు పొందుతారన్నారు. ప్రతి సభ్యురాలు తమ గుర్తింపు కార్డును మీ పరిధిలో విఒఎల ద్వారా పొందాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి యు.సుప్రియ, ఉప సర్పంచ్ పినమాల జ్యోతి తాతాజీ, వైసిపి నేతలు, యానిమేటర్లు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికపురోభివృద్ధి బాటలు

ఆలమూరు వైసిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపునిస్తూ వారి ఆర్థిక పురోభివద్ధికి బాటలు వేస్తున్నామని వైసిపి మండల కన్వీనర్ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. చెముడులంకలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పత్రాలను పంచాయతీ నోటీస్ బోర్డ్ నందు ఉంచి, డ్వాక్రా మహిళలకు ఐడెంటి కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు మంగళవారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డ్వాక్రా సంఘాల గుర్తింపు కార్డులు విఒఎల ద్వారా పొందాలన్నారు. రుణమాఫీ లిస్టులో తప్పులేమైన ఉంటే లబ్ధిదారులు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులను వినియోగించుకొని ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి చంటి, అడబాల వీర్రాజు, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

తిళ్లకుప్ప గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న రాజేష్ కొబ్బరి తోటలో అంతర పంటను రాష్ట్ర రైతు సాధికారత సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్ సందర్శించి పరిశీలించారు. ఆయన రైతులుతో మాట్లాడుతూ కొబ్బరిలో వచ్చే తెల్లదోమ, నల్లి తెగుళ్ల గురించి వాటి నివారణకు ప్రకృతి వ్యవసాయంలో పద్ధతులు గురించి వివరించారు. అనంతరం కొబ్బరి ఆకులతో చేసిన కంపోస్టు ఎరువు పరిశీలించారు. రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న రైతులతో ఆర్ఎన్ఆర్ సన్నరకాలు మార్కెట్ ధరకంటే 15 శాతం వస్తుందన్నారు. పండిన పంటలను రైతు భరోసా కేంద్రం ద్వారా టిటిడి తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజర్, అడిషనల్ డిపిఎం సత్యనారాయణ, ఎఒ శ్రీనివాస్, శ్రీకాంత్ ప్రవీణ్, జిల్లా అధికారులు, రైతులు శ్రవణ్, బాబ్జి, సూర్యనారాయణ, సర్వేశ్వరావు, సుధ, గణేశ్వరావు వెంకన్న,పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

క్వాయర్ పరిశ్రమ నిర్వాహకులు ఉత్పత్తులు, మార్కెటింగ్, క్వాలిటి తదితర అంశాలపై నైపుణ్యం కలిగి ఉంటే పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని ఉద్యానవన జిల్లా అధికారి ఎన్.మల్లి కార్జున రావు అన్నారు. కోనసీమ కోకోనట్ ఫార్మర్ కంపెనీ, అక్సిజన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో వే గి వెంకటేశ్వర రావు అధ్యక్ష తన బి. దొడ్డవరం బిసి కమ్యూనిటి హాల్లో మంగళవారం జిఇడి అవేర్‌నెస్ అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమములో లీడ్ మేనేజర్ కె. లక్ష్మీనారాయణ, క్వాయర్ బోర్డ్ రీజనింగ్ అధికారి భీమరాజు, కడియపులంక క్వాయర్ క్లస్టర్ ప్రసిడెంట్ నండూరి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ట్రైనీ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పాఠశాల సమ్యలపై ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ ఇంద్రపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ట్రైనీ కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వాసు, సాహిత్ మాట్లాడారు. పాఠశాలలో నేటికీ విద్యార్థులకి తాగునీటి కొరత నెలకొందన్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని, డిజిటల్ తరగతి గదుల కొరత, ఉపాధ్యాయులు, ఆయాల కొరత వేధిస్తున్నాయన్నారు. సైకిల్ స్టాండ్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆట స్థలం లేకపోవడం ఆటలకు దూరమయ్యామన్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉమాశంకర్, రోహిత్ పాల్గొన్నారు.

30న ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ స్పందన

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల ఆఖరి శుక్రవారం 30వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ స్పెషల్ స్పందన గ్రివెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.కతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశాన్ని అర్జీదారులు, జిల్లా అధికారులు గమనించాలని ఆమె కోరారు

సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పెద్దాపురం సిఐ షేక్ అబ్దుల్ నబీ అన్నారు. డిఎస్‌పి సుంకర మురళీమోహన్ ఆదేశాల మేరకు సాంప్రదాయ సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా స్థానిక లుదరన్ హైస్కూల్లో కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత సంప్రదాయ క్రీడా పోటీలలో ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ టి శివకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 19వ వార్డు పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను మంగళ వారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పంపిణీ చేశారు. అనంతరం సాయి ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కట్టా రాజబాబు, బొబ్బిలి హరిబాబు, గడపా శివ, చింతా శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సుదర్శన్‌బాబుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

నివాళులర్పిస్తున్న నాయకులు

వైసిపి నాయకులు భూపతి రాజు సుదర్శనబాబు మూడవ వర్ధంతి మంగళవారం ఐ పోలవరం సెంటర్ లో, పాత ఇంజరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సుదర్శన బాబు విగ్రహం వద్ద నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు పిన్నమ రాజు వెంకట పతిరాజు ఆధ్వర్యంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, నాయకులు, కార్యకర్తలు భూపతి రాజు సుదర్శనబాబు విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి భూపతిరాజు చంటిబాబు, వైస్ ఎంపిపి తోట మాణిక్యాలరావు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి రాఘవ రాజు, ముమ్మిడివరం నియోజకవర్గం వ్యవసాయం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు ఏలూరి ఆదినారాయణ, కశిలింక నరసింహ మూర్తి, మెండా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

20 మందికి ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి- రావులపాలెం

రావులపాలెం పారా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో చాయ్ విగార్డ్ వారి ఆర్థిక సాయంతో 20మంది నడవ లేని, కూర్చోలేని పిల్లలకు సిపి చైర్స్, వీల్ చైర్స్, రొలేటర్ వాకర్స్ పంపిణీ చేశారు. పారా డైరెక్టర్ ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పంపిణీ చేసిన ఈ పరికరాలు ఉపయోగించుకోవడం ద్వారా పిల్లల భవిష్యత్తుకి ఉపయోగపడతాయన్నారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటుందని చెప్పారు. అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ మాట్లాడుతూ పిల్లలకి మొదటి గురువు తల్లిదండ్రులేనని అన్నారు. టిడి జాన్ ఫాదర్ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతిభవంతుల కోఆర్డినేటర్ సుబ్బాయమ్మ, బి.మహిమారావు మాట్లాడారు. పిల్లలకి ప్రతిరోజు ఫిజియోథెరపి అవసరం అని దగ్గరలో ఉన్న భవిత సెంటర్లను ఉపయోగించుకోవాలన్నారు. ఆస్ట్రియా నుంచి వచ్చిన స్పెషల్ టీచర్లు, పారా సిబ్బంది పాల్గొన్నారు.

31న గిడుకు రుద్రరాజు రాక

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియామకం జరిగిన తర్వాత ఈ నెల 31న తొలిసారిగా అమలాపురం వస్తున్న గిడుగు రుద్రరాజు కి ఘనంగా స్వాగతం పలకాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు నిర్ణయించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం సీనియర్ నాయకులు చీకట్ల అబ్బాయి అధ్యక్షతన మంగళవారం అమలాపురంలోని వింటెజ్ హోటల్లో నిర్వహించారు. కోనసీమ ప్రాంతం నుంచి ఎపిసిసి అధ్యక్షునిగా గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జంగా గౌతమ్ లకు అవకాశం ఇచ్చినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , రాహూల్ గాంధీ లకు సమావేశం కతజ్ఞతలు తెలిపింది. ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మస్తాన్ వలీ, జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి క్రిస్టఫర్ తిలక్, తదితర సీనియర్ నాయకులు ఈ నెల 31న అమలాపురానికి వస్తున్నందున జిల్లా స్థాయిలో సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసినట్లు చీకట్ల అబ్బాయి తెలిపారు.

'తుని' టిడిపిలో భగ్గుమన్న విభేదాలు

కష్ణుడు.. రామకష్ణుడు గ్రూపులుగా విడిపోయిన కార్యకర్తలు

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు టిడిపి సమావేశంలో నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు

తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో తొండంగి, కోట నందూరు మండలాల్లో యనమల కృష్ణుడు, రామకృష్ణుడు మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తుని టిడిపి అభ్యర్థి యనమల కష్ణుడుకు కాదని యనమల రామకష్ణుడు కుమార్తె కేటాయించారని సోషల్ మీడియాలో విస్తతంగా ప్రచారం కావడంతో ఒక్కసారిగా తుని నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో గ్రూపు పోరు మొదలయ్యింది. తొండంగి, కోటనందూరు మండల టిడిపి కార్యకర్తలు, నాయకులు విస్తృతస్థాయి అభిప్రాయ సేకరణ సమావేశాన్ని యనమల సోదరులు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కోటనందూరులో నిర్వహించిన అభిప్రాయ సేకరణలో నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలంటే యువతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధిష్టానం నిర్ణయం మేరకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. బొద్దవరం, కోటనందూరు, పి కొట్టం, కాకరపల్లి, పలు గ్రామాలకు చెందిన నాయకులు యనమల కృష్ణుడికి టిక్కెట్టు కేటాయించకపోతే తెలుగుదేశం పార్టీ గెలవడం కష్టమని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో సభలో నాయకులు, కార్యకర్తలు రెండుగా చీలిపోవడంతో యనమల రామకృష్ణుడికి జై, యనమల కృష్ణుడికి జైజై అంటూ నినాదాలతో హోరెత్తింది. మరి కొంత మంది కార్యకర్తలు యనమల కృష్ణుడిని ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేయించి గెలిపించుకుంటామని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పి.కొట్టం సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి షేక్ నవ జానీ హుస్సేసా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యనమల సోదరులు ఇద్దరిలో ఒకరికే టిక్కెట్టు కేటాయించాలని తప్ప మరి ఎవరికి ఇచ్చిన టిడిపి ఓటమి పాలవుతుందని అధిష్టానం అర్థం చేసుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గాడి రాజబాబు సుర్ల లావరాజు, భాస్కర్, అంకమ్మ రెడ్డి రమేష్ అంకమరెడ్డి బుల్లిబాబు, గంట అమ్మాజీ, ఎ.నరసింహమూర్తి, ఎన్.సత్య నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయమే లక్ష్యంగా కృషి చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కషి చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చిన్న రాజప్ప అన్నారు.మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి టిడిపి క్లస్టర్ సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ వైసిపి ప్రజావ్యతిరేక విధానాలన్నీ ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివద్ధి సాధించా లంటే తెలుగుదేశం పార్టీని గెలిపించా లన్నారు. సమావేశంలో టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, అడబాల కుమారస్వామి, కొరిపురి రాజు, తోటకూర శ్రీనివాస్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

'వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం'

ప్రజాశక్తి - పెద్దాపురం

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప మండిపడ్డారు. మండలం గోరింట గ్రామంలో మంగళవారం మండల టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో చినరాజప్ప ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, పార్టీ మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి), నూనె రామారావు, కంటి బోయిన వెంకటేశ్వరరావు, తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, కందుల విశ్వేశ్వరరావు, మండల టిడిపి నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కాకినాడ** 27 వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఎంఎ తజుద్దీన్, గుత్తుల రమణ, డివిజన్ నాయకులు కోడూరు కుమారస్వామి (పెద్ద) తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** పంచాయతీ పరిధిలోని నందిరేవు, పెంకె వారి పేట, కాలనీ ప్రాంతాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, వాసంశెట్టి శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి, సమస్యలను అడిగితెలుసుకున్నారు.

తరగతి గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

నాడు నేడులో భాగంగా శ్రీరాంపురం పాఠశాలలో రూ.59.99 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి సర్పంచ్ రావి రమేష్ ఆధ్వర్యంలో పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ పిర్ల గంగాధర్‌ని ఎంఎల్ఎ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కారే సుధా శ్రీనివాస్, విద్య కమిటీ చైర్మన్ దుర్గ సూరిబాబు, గుబ్బల తులసి కుమార్ మాదిరెడ్డి దొరబాబు, చెట్టుబత్తిన సురేష్ కుమార్,జ్యోతుల బాబులు, నక్కా మణికంఠ,మారిశెట్టి బుజ్జి, కర్రి చిన్నారావు, గాది గంగబాబు పాల్గొన్నారు.

ఏడిదలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

పెరిగన ధరలతో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్రంలో పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. ఏడిద గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో కొలుపోటి సత్యనారాయణ మూర్తి, చిట్టూరి ప్రసాద్, పిల్లా తాతీలు, బొజ్జా వెంకటేశ్వర్లు, మట్టా వీర వెంకటరావు, కె.శ్యాం తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** సాకుర్రు,గున్నేపల్లి అగ్రహారం గ్రామాలలో సర్పంచ్ పెద్దిరెడ్డి రాము,గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు వెంకటేశ్వరావు, ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్యఅతి థులుగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా వారు ఇంటింటికీ తిరిగి వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చేట్టి చంద్రమౌళి, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు పొలామూరి ధర్మాపాల్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం..

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంలో తాళ్ళరేవు పంచాయతీ శ్రీరంగనాయక పురంలో ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరంలో గాడిమొగ పిహెచ్‌సి డాక్టర్ పి.జయ భార్గవి ఆధ్వర్యంలో పలువురు వైద్యులు ప్రజలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అంద జేశారు. కార్యక్రమంలో తాళ్లరేవు మాజీ సర్పంచ్ రెడ్డి రెడ్డి బాబు, స్థానిక వైకాపా నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, వెదురుపావులూరి నాని, హెచ్. వి రాజేశ్వరి హెల్త్ ఎడ్యుకేటర్ సీతామహాలక్ష్మి ఏఎన్ఎంలు రోజా, జ్యోతి, కె.ఆంజనేయులు, ఎం.ఎల్. హెచ్.పి.లు పూజిత, మీనాక్షి, ఆశ వర్కర్ గుత్తుల శ్రీదేవి, వాలంటీర్లు చిట్టితల్లి, సందీప్, సతీష్, 104 వైద్యులు మోహన్, నాగార్జున పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ - వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామశివారు మీనానగరంలో సోమ వారం రాత్రి ఎదురెదురుగా బైకులు ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివి.. మీనానగరం గ్రామానికి చెందిన బెజవాడ శ్రీను(31) సోమవారం రాత్రి చాగల్లు లారీ ఆఫీస్ నుంచి ఇంటికి బైకుపై బయలుదేరాడు. గ్రామ సమీపానికి వచ్చేసరికి పంగిడి నుంచి చాగల్లు వైపు బైకుపై వెళ్తున్న వ్యక్తి శ్రీనును ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. 108లో అతన్ని నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుని తండ్రి చంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు

సచివాలయ కార్యదర్శులతో ఆర్‌డి సమీక్ష

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ సత్యనారాయణరావు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాల్లో పన్నుల వసూళ్లపై దృష్టి సారించామన్నారు. పట్టణంలో రూ.691కోట్లు వసూలు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.305 కోట్లు వసూలైందన్నారు. మొత్తంమీద 44 శాతం వసూలు జరిగిందన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా జిల్లాలోని మండపేట, రామచంద్రపురం, అమలాపురం, ముమ్మిడివరం పట్టణాల్లో క్లాప్ కార్యక్రమంలో భాగంగా జాతీయ హరిత ట్రిబ్యునల్ గైడ్‌లెన్స్ ప్రకారం అమలాపురం, ముమ్మిడివరం, పట్టణాలకు కలిపి ఒక చోట ఎటిపి ప్లాంటు నెలకొల్పనున్నట్లు తెలిపారు. తడి, పొడి చెత్త కార్యక్రమానికి అదనపు భూసేకరణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని పట్టణాల్లో డ్రోన్లతో రీసర్వే నిర్వహించి శాశ్వత భూహక్కు పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి.రామ్ కుమార్ ఉన్నారు.

రేషన్ షాపుల్లో తనిఖీలు

అమలాపురం రూరల్ : రాష్ట్ర సివిల్ సప్లయిస్ ఆదేశాల్లో భాగంగా చౌక ధరల దుకాణాల పరిశీలన చేస్తున్నట్లు అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్‌బి.వసంతరాయుడు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ వసంతరాయుడు అమలాపురం మండలం తహాశీల్దార్ పల్లవితో కలిసి అమలాపురం మండలం జనుపల్లిలో రేషన్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రేషన్ షాపులో అమలు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తేనెటీగల దాడిలో కూలీకి తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తి - గోపాలపురం

తేనెటీగల దాడిలో వ్యవసాయ కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన వాదల కుంటలో మంగళవారం చోటుచేసుకుంది. గోపాలపురం సిహెచ్‌సి వైద్యులు తెలిపిన వివరాలివి.. వాదాలకుంటకు చెందిన వ్యవసాయ కూలీ కొడమంచిలి ప్రసాద్ పొలం పను లు చేస్తు న్నాడు. ఒక్కసారిగా తేనెటీగల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అత న్ని స్థానికులుగోపాలపురంప్రభుత్వాస్పత్రికితరలించారు.ఈమేరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

సారా కేసుల్లో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎస్ఇబి ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశామని సిఐ సత్యనారాయణ తెలిపారు. కురుకూరుకు చెందిన శ్రీరెడ్డి చిన్నవెంకట్రావు, దువ్వపు చంద్రరావు, కోరుమామిడికి చెందిన ఉండ్రాజవరపు వెంకన్నలను అరెస్టు చేశామన్నారు. వారి నుంచి 25 లీటర్ల సారా, ఒక బైకును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ బసంతి, ఎఎస్ఐ ధర్మరాజు, ఎస్ఇబి సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

మద్యం మత్తులో పురుగుల మందు తాగిన కాకరపర్రుకు చెందిన తిరంసెట్టి శ్రీను(42) పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ నెల 26న శ్రీను మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు తణుకు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడని ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. మతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ సూర్యచంద్రరావు తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం గోవలంక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడికి సత్యనారాయణ (ఎంఎస్ఆర్) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. యానంలోని తన ఎంఎస్ఆర్ ట్రావెల్స్ నుంచి సోమవారం రాత్రి గోవలంక వెళు తుండగా లారీ ఢీకొని రెండు కాళ్లు నుజ్జు కాగా కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంఎస్ఆర్ మతికి ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, గోవలంక సర్పంచ్ కోరుకొండ సింహాద్రమ్మ, ఎంపిటిసి మోర్తా బీమాబాయి, కో ఆప్షన్ సభ్యులు కూరాటి శ్రీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడి భాస్కరరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తాళ్ళరేవు మండలం లచ్చి పాలెం నేరెళ్ళమ్మ గుడి వద్ద జాతీయ రహదారి 216 పై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అమలాపురం మండలం రంగాపురం చెందిన అత్తిశెట్టి నాగేశ్వర రావు(45) మృతి చెందగా మరో మహిళకు గాయాలయినట్టు కోరంగి పోలీసులు తెలిపారు. అమలాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన అత్తిశెట్టి నాగేశ్వరరావు తన మేనకోడలు మోటుపల్లి దుర్గతో కలిసి కాకినాడ నుంచి ద్విచక్ర వాహనంపై అమలాపురం వస్తుండగా యానం వైపు నుంచి వస్తున్న సెప్టిక్ ట్యాంకర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన నాగేశ్వరరావు యానం జి.జి. హెచ్.లో ప్రాథమిక చికిత్స చేసి కాకినాడ తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మోటుపల్లి దుర్గకు స్వల్ప గాయాలయ్యాయి.

రూ.6.90 లక్షల గుట్కా ప్యాకెట్లు దహనం

ప్రజాశక్తి-కరప

కరప పోలీసుల ఆధ్వర్యంలో సుమారు 6.90 లక్షల విలువైన 1,38,240 గుట్కా ప్యాకెట్లను కాల్చి బూడిద చేసినట్లు కరప ఎస్ఐ రామకష్ణ తెలిపారు. గత ఏడాది జనవరిలో కరప మండలం ఉప్పలంక గ్రామ శివారున నెమలి రైస్ మిల్లు ఎదురుగా హైవేకు ఆనుకుని పడి ఉన్న 24 ప్లాస్టిక్ గోని సంచులలో మొత్తం 1,38,24- గుట్కా ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వీటి విలువ సుమారు రూ 6,91,200 ఉంటుందని అంచనా వేశారు. ఈ సమాచారాన్ని కాకినాడ ఎస్ఇబి ఇన్‌స్పెకర్టర్ బి.వెంకటేశ్వరరావు ఇచ్చిన రిపోర్ట్ పై కరప స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ గుట్కా పాకెట్లను మంగళవారం ఉదయం 11.30 గంటలకు మండల తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, గ్రామ మధ్యవర్తుల సమక్షంలో పోలీసులు కాల్చి బూడిద చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

మహారాజశ్రీ 10వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి మరియు SC, S.T కోర్టు, రాజమహేంద్రవరం

MVOP: 301/2020

Between:
1.Inupakolla Pattabhi
2.Inupakolla Anandarao ...పిటీషనర్లు
And
Akula Nagayya @ Nagaraju and 2 Others ...రెస్పాండెంట్లు
R2: Y.Suresh, S/o.Anjaneyulu, R/o.D.No.1, Taravanipeta, Mandapeta.

పై నెంబరు పిటీషనులో పిటీషనర్లు Motor Accident Claim గురించి పై కోర్టులో రెస్పాండెంట్లు పై కేసు దాఖలు చేయగా 2వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా పోస్టల్ ద్వారా సమన్లు పంపినప్పటికి్ని తీసుకొనక Avoid చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా Notice Order వేసినందున సదరు 2వ రెస్పాండెంటు పై కోర్టు వారి ఎదుట ది.5-1-2023వ తేది ఉదయం 10 గం॥లకు హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవల్సినదిగా యిందుమూలముగా తెలియపర్చడమైనది.

కె.వి.వి.ఎస్.ప్రసాద్
రాజమండ్రి అసోసియేషన్,
తేది.22-12-2022 రాజమండ్రి.

IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE : KAKINADA

O.S.No.282/2022

Between:
Angadi Ratnam ...Plaintiff
And
1.Narala Varaprasad
2.Narala Durga ...Defendants
To.
Defendants:
1.Narala Vara prasad, S/o.Venkata ramana, R/o.D.No.5.109, Rajakula colony, Patavala (V), Tallarevu (M).
2.Narala Durga, S/o.Varaprasad, R/o.D.No.5.109, Rajakula Colony, Patavala (V), Tallarevu (M).

Please take notice that the above siut filed by plaintiff against both of you stands posted to 03-01-2023 for your appearance in person or through your counsel at 10.30 a.m. before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble court in your absence as per law.

"BY ORDER OF THE HON'BLE COURT"
S.MUTUJA
Advocate, Kakinada.
Cell: 9652538888

IN THE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE : KAKINADA

O.S.No.560/2021

Between:
State Bank of India,
Rep by its Branch Manager,
Jaganaickpur Branch, Kakinada ...Plaintiff
And
Hecharla Raju ...Defendant
To.
Hecharla Raju, S/o.Surya Prakasa Rao, Hindu, R/o.H.No.4-129, S.Atchutapuram, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.6-1-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

By Court Order
K.V.S.V.Lakshmaji Rao(Venu)
Advocate, Kakinada.
Cell: 9866211196